నవతరం
తెలుగు దినపత్రిక
WANTED REPORTERS
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 345 సోమవారం 27 -4-2026 | పేజీలు : 4 | వెల : 5-00



మిగతా 2లో

## రాష్ట్రంలో దైన్యంగా

మిగతా 2లో

# రైతుల పరిస్థితి

- ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది
- బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధిరే కెసిఆర్

హైదరాబాద్, **నవతరం**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.



# త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బిఆర్ఎస్

- 14 ఏళ్ల పోరాటంలో తెలంగాను ఐక్యం చేసిన జెండా
- ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,రాష్ట్రంలో నారద :

దశాబ్దాలుగా అన్యాయనికి గురై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ

# బెంగాల్ ప్రచారం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది

- బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలంతా కలసి రావాలి
- బెంగాల్ సత్వర అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్నరు.
- బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ **నవతరం**పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో తాను జరిపిన విస్తృత పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మిక ఎదుగుదల పరంగా తనకెంతో ఉపకరించిందని ఆ లేఖలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రాభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను రాష్ట్ర ప్రజల ముందు మిగతా 2లో

# కోర్టుపై తనకు నమ్మకం పోయింది

*అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను*

*ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు*

*ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్*





2లో

## ఇరాన్ దాడుల నుంచి రక్షణకు యూఏఇకి ఇజ్రాయిల్ ఐరన్ డోమ్

అమెరికా పత్రిక సంచలన కథనం

యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నెతన్యాహుకు ఫోన్‌కాల్



## చంద్రబాబు ఆదేశాలతో కదిలిన అధికారులు

- బంకుల్లోకి చేరుతున్న పెట్రో, డీజిల్
- రవాణా వ్యవస్థకు ఆటంకం రావద్దన్న మంత్రి

2లో



## ఎపికి పెట్టుబడులు రావడంతో జగన్‌కు ఈర్ష్య

- ఐదేళ్ల పాటు డార్క్ రూమ్ పాలనతో గడిపారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

# మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం



- మహిళలను అన్నరంగాల్లో ఆదర్శంగా నిలిపాం
- మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం
- మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు
- అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే
- స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్, **నవతరం:**అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్



పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది - మిగతా 2లో పేజిలో



# విశాఖకు చేరుకున్న లోకేశ్

## ఘనంగా స్వాగతం పలికిన టిడిపి నేతలు

విశాఖపట్నం, **నవతరం**

విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఘనంగా స్వాగతం లభించింది. నగరానికి విచ్చేసిన మంత్రికి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)' అంటూ ప్లకార్డులు పట్టుకుని ఘనంగా స్వాగతించారు. - మిగతా 2లో

## విశాఖ అభివృద్ధికి చంద్రబాబు కృషి

లోకేశ్ చొరవతోనే అనేక పరిశ్రమలు రాక

ఉత్తరాంధ్ర అభివృద్ధిని దెబ్బతీసిన జగన్

ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ విమర్శలు



## జనగణనలో రాష్ట్ర ప్రజలందరూ
# భాగస్వాములు కావాల

సమాన పంపిణీకి పునాది అని, దీని ద్వారా అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరుతాయని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో జనాభా గణన కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కచ్చితమైన సమాచారంతో లక్షిత సంక్షేమ పథకాలను రూపొందించడానికి, జాతీయ పురోగతిని సమర్థంగా అంచనా వేయడానికి జనాభా గణన ప్రభుత్వానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. తాను స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నానని, ఈ ప్రక్రియ అత్యంత సరళంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా స్వీయ జనగణనలో పాల్గొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి జనగణన అధికారులు వివరించగా.. వెబ్‌సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక ఆల, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్.ప్రియాంక ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ం

## క్రైస్తవ మతాన్ని పాటించేవారు
# ఎస్సీ హోదా కోల్పోతారు


. ఈ తీర్పును సవాల్ చేస్తూ పాస్టర్ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. సుప్రీంకోర్టు ఈ తీర్పు సమర్థించింది. ఈ మేరకు ఈ ఏడాది మార్చి 24న తీర్పు వెలువరించింది. కులంపేరుతో తనను దూషించడంతో పాటు దాడి కూడా చేశారని బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన చింతాడ ఆనంద్.. 2021, జనవరిలో చందోలు పోల?సస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి అదే

గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డితో పాటు ఆయన బంధువులు మరో ఐదుగురిని నిందితులుగా చేరుస్తూ పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కేసు పెట్టిన చింతాడ ఆనంద్.. పాస్టర్‌గా క్రైస్తవ మతబోధనలు చేస్తున్నారని, ఆయన ఇచ్చిన ఫిర్యాదులోనే ఆ విషయం ఉందని, అలాంటప్పుడు అట్రాసిటీ కేసు ఎలా వర్తిస్తుందని రామిరెడ్డి న్యాయపోరాటానికి దిగారు. బాపట్ల కోర్టు మొదలుకుని సుప్రీంకోర్టు వరకు ఈ కేసు సాగింది. మతం మారితే ఎస్సీ హోదా కోల్పోవడంతో పాటు వారు పెట్టే అట్రాసిటీ కేసు కూడా చెల్లదని తీర్పునివ్వడంతో పాటు అక్కల రామిరెడ్డి, మరో ఐదుగురిపై నమోదైన అట్రాసిటీ కేసును ఏపీ హైకోర్టు గతేడాదే కొట్టివేసింది. ఈ ఏడాది మార్చి 24న అత్యున్నత న్యాయస్థానం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ కేసుకు సంబంధించి కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దుకు సంబంధించిన ప్రక్రియను బాపట్ల జిల్లా రెవెన్యూ యంత్రాంగం తాజాగా ప్రారంభించింది. ఇదిలావుంటే, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై చింతాడ ఆనంద్ రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

## ట్రంప్ పాలనా తీరుపై
# అమెరికన్లు తీవ్ర ఆగ్రహం

వాషింగ్టన్, ఏప్రిల్ 26: అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా తీరుపై అమెరికన్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయనను అభిశంసించాలని 55 శాతానికిపైగా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇరాన్‌పై ట్రంప్ ఏకపక్షంగా సాగిస్తున్న యుద్ధాన్ని 66 శాతానికిపైగా ప్రజలు వ్యతిరేకిస్తున్నట్టు జాతీయ స్థాయి సర్వే తెలిపింది. ఇరాన్ యుద్ధం పేరుతో అమెరికా చేస్తున్న వ్యయం సరైంది కాదని సర్వేలో పాల్గొన్న వారు తెలిపారు. ఏప్రిల్ 10-14 మధ్య నిర్వహించిన ఈ సర్వేలో 1,514 అమెరికన్ వయోజనులు పాల్గొన్నారు. ట్రంప్‌ను అభిశంసించాలా? అన్నదానికి 37 శాతం మంది వ్యతిరేకించగా, మరో 8 శాతం మంది ఏమీ చెప్పలేమని అన్నారు. ట్రంప్ పాలనా తీరుపై మొత్తంగా 61 శాతం మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సర్వే చెబుతున్నది. ఆర్థికం, ఉపాధి రంగాల్ని ట్రంప్ నిర్వహిస్తున్న తీరును 60 శాతం మంది వ్యతిరేకించారు. విద్య, వైద్యం, సామాజిక కార్యక్రమాలు, నేరాలు, ప్రజా భద్రత, ఎన్నికలు, ప్రజాస్వామ్యం.. తదితర అంశాల్లో అన్నింటా ట్రంప్‌నకు తక్కువ మార్కులే పడ్డాయి.

# ప్రాణాలు తీస్తున్న పని ఒత్తిడి..
# ఏటా 8,40,000 మంది మృతి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : అధిక పనిగంటలు, ఉద్యోగ సంబంధిత అభద్రతా భావం, వేధింపుల కారణంగా ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు ప్రపంచ వ్యాప్తంగా ఏటా 8.40 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్టు అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) వెల్లడించింది. సుదీర్ఘ పనిగంటలు, ఉద్యోగ అభద్రత, నియంత్రణ లేని డిమాండ్లు, పనిప్రదేశంలో బెదిరింపులు, వేధింపుల కారణంగా మానసిక ఆందోళనకు గురవుతున్న ఉద్యోగులు గుండెపోటుకు, మానసిక రుగ్మతలకు గురవుతూ మరణిస్తున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆ నివేదిక వివరించింది. ఈ మరణాలకు తోడు ఉద్యోగ సంబంధిత మానసిక ఆందోళనల కారణంగా ఉద్యోగులు అనారోగ్యానికి, వైకల్యానికి లేదా అకాల మరణాలకు గురువుతున్నారని ఫలితంగా ఏటా సుమారు 4.5 కోట్ల సంవత్సరాల కాలం వృథా అవుతున్నదని తెలిపింది.ఆర్థికంగా ఈ నష్టం జీడీపీలో 1.37 శాతం ఉంటుందని పేర్కొంది. ఆధునిక పని పరిస్థితుల్లో వృత్తిపరమైన భద్రతకు, ఆరోగ్యానికి ఈ మానసిక, సామాజికపరమైన ఆందోళనలు అత్యంత ప్రాముఖ్యమైన సవాళ్లుగా మారుతున్నాయని ఈ సర్వేకు నేతృత్వం వహించిన ఐఎల్‌ఓ అధికారి మానల్ అజ్జీ తెలిపారు. పని ప్రదేశాల్లో ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు ఉత్పత్తిని పెంచేందుకు, పనితీరును మెరుగుపరిచేందుకు, సుస్థిర ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు మానసిక, సామాజికపరమైన సానుకూల పని వాతావరణాన్ని నెలకొల్పాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు.

# మంత్రి వర్గ ఉప సంఘాల పని తీరుపై విమర్శలు

వరకు నివేదికలు కూడా ఇవ్వకపోవడం, కొన్ని కమిటీలు ఉనికిలో కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. 6 గ్యారెంటీల అమలు మొదలుకుని అప్పటికప్పుడు తెరపైకి వచ్చిన అనేక అంశాలపై లోతైన విశ్లేషణ కోసం ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. ఇలా.. 2024 జనవరి నుంచి 2026 ఏప్రిల్ 17 వరకు దాదాపు 22పైగా క్యాబినెట్ సబ్ కమిటీలను నియమించింది. కమిటీల నియామకం వరకు బాగానే ఉన్నా.. వాటి పని తీరే చర్చనీయాంశంగా మారుతోంది. ఉద్దేశం భాగానే ఉన్నా.. కొన్ని కమిటీల పనితీరు ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే, పలు ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులతోనూ కొన్ని కమిటీలను ఏర్పాటు చేయగా.. వాటి పని తీరు అంతంతమాత్రంగానే ఉందన్న వాదన వినిపిస్తోంది. ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం వేసిన కమిటీలు సరైన సమయంలో నివేదిక ఇవ్వకపోవడం వల్లే... కార్మికులు సమ్మెకు వెళ్లారని పలువురు గుర్తు చేస్తున్నారు.

**నివేదికలు కొన్నే..**

ఇప్పటి వరకు ఏర్పాటైన మంత్రి వర్గ ఉప సంఘాల్లో కొన్ని మాత్రమే నివేదికలు ఇవ్వగా, మిగిలిన కమిటీలు కాలయాపన చేస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 6 గ్యారెంటీల అమలు కోసం ఒక కమిటీని నియమించింది. వీటిలో కొన్ని పథకాలు మాత్రమే ప్రస్తుతం అమలవుతున్నాయి. అమలుకు నోచుకోని పథకాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపై సంబంధిత కమిటీ ఇంతవరకూ పూర్తిస్థాయి నివేదిక ఇవ్వలేదని తెలిసింది. అదే సమయంలో రాష్ట్ర గేయం, లోగో కోసం ఏర్పాటు చేసిన కమిటీ.. తన నివేదికను అందించింది. దాంతో రాష్ట్ర గేయాన్ని రెండు వర్షన్లలో ప్రభుత్వం విడుదల చేసింది. లోగో విషయం మాత్రం ఇంకా ఖరారు కాలేదు. అలాగే, కుల సర్వే నిర్వహణ, నివేదికల రూపకల్పనకు సంబంధించిన అంశాలపై ఏర్పాటైన ఉప సంఘం ప్రభుత్వానికి గతంలోనే నివేదిక సమర్పించింది. అయితే, కుల సర్వే వివరాలను వెల్లడించిన తర్వాత కులాల పేర్లు, వివరాలు తప్పుగా ఉన్నాయంటూ ఫిర్యాదులు వెల్లువెత్తినా.. ఈ అంశంపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ కాలేదు. ఇటీవల ఆయా కులాల్లోని జనాభా లెక్కలను విడుదల చేయడంతో సబ్ కమిటీ భేటీ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఇక, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం పలువురు మంత్రులతో కూడిన కమిటీని నియమించగా, ఆ కమిటీ పలుమార్లు భేటీ అయి నివేదిక ఇచ్చింది. ఆ తర్వాతే అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణ అమలుకు మార్గం సుగమమైంది. తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ఒక కమిటీని వేయగా, ఇంతవరకూ కమిటీ భేటీ కాలేదని సంబంధిత వర్గాల సమాచారం. అలాగే, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, జీవో 317 కోసం ఏర్పాటైన కమిటీ కూడా ఆశించిన స్థాయిలో పనిచేయలేదని, ఆ కారణంగానే ఉద్యోగులు మళ్లీ ఆందోళనకు పిలుపునిచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా విద్యాభివృద్ధి కోసం ఏర్పాటైన కమిటీ కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వలేదని సమాచారం. అలాగే, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల కోసం ఒక సబ్ కమిటీని నియమించారు. ఈ కమిటీ సైతం ఇప్పటివరకు నివేదిక ఇవ్వకపోగా, పరిశ్రమలకు ప్రోత్సాహం దిశగా తీసుకున్న చర్యలు కూడా ఏమీ లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం దావోస్, గ్లోబల్ సమ్మిట్ సమయంలో పెట్టుబడి ఒప్పందాలు మినహా కొత్తగా ఎలాంటి పెట్టుబడులు రాలేదన్న చర్చ జరుగుతోంది. ఇక, ఆదాయ పెంపు కోసం ఏర్పాటైన కమిటీ కొద్దిరోజుల పాటు వరుస భేటీలు నిర్వహించింది.

తాజాగా నాలుగైదు రోజుల నుంచి ఈ కమిటీ భేటీ అవుతోంది. కానీ ఈ సమావేశాల్లోనూ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదనే అభిప్రాయాలున్నాయి. మూసీ పునరుజ్జీవం కోసం ఒక కమిటీని ఈ ఏడాది మార్చిలో నియమించారు. ఈ ప్రాజెక్టు విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతోపాటు కొన్నిచోట్ల ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఇప్పటికీ పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించలేదు. నిజాం చక్కెర పరిశ్రమ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఏర్పాటైన కమిటీ పలుమార్లు భేటీ అయినా.. ఆదిశగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. వెరసి పలు కమిటీలు కేవలం కాలయాపన కోసమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సబ్ కమిటీలతో ఆశించిన ఫలితాలు రావడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**క్యాబినెట్ సబ్ కమిటీలు ఇవే..**

మూసీ పునరుజ్జీవంపై డిప్యూటీ సీఎం భట్టి చైర్మన్‌గా 2026 మార్చి 27న కమిటీ నియామకం.

99 రోజుల యాక్షన్‌ప్లాన్ అమలుకోసం డిప్యూటీ సీఎం భట్టి చైర్మన్‌గా 2026 ఫిబ్రవరి 26న కమిటీ నియామకం.

ఉన్నత విద్యాలయాల్లో వివక్ష నిర్మూలన కోసం భట్టి చైర్మన్‌గా 2026 ఏప్రిల్17న కమిటీ.

పరిశ్రమలకు ప్రోత్సాహం అందించేందుకు 2024 ఫిబ్రవరి 24న డిప్యూటీ సీఎం భట్టి ఛైర్మన్‌గా కమిటీ నియామకం.

ఆదాయం పెంపు కోసం డిప్యూటీ సీఎం భట్టి చైర్మన్‌గా 2024 ఫిబ్రవరి 24న కమిటీ నియమాకం.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం డిప్యూటీ సీఎం భట్టి చైర్మన్‌గా 2024 నవంబరు 8న కమిటీ నియామకం.

గోదావరి పుష్కరాల కోసం 2026 మార్చి 2న మంత్రి శ్రీధర్‌బాబు చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు.

జీవో 317పై మంత్రి రాజనర్సింహ చైర్మన్‌గా 2024 ఫిబ్రవరి 24న కమిటీ ఏర్పాటు.

ఇవి కాకుండా ప్రజాపాలన దరఖాస్తులు, 6 గ్యారెంటీల అమలు, నిజాం షుగర్స్ పునరుద్ధరణ, విద్యాభివృద్ధి, సినీ పరిశ్రమ, డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు, కులసర్వే, ఎస్సీ వర్గీకరణపై కమిటీలు ఏర్పాటయ్యాయి.

## కాంగ్రెస్ పోవడం ఖాయం..
## బీఆర్ఎస్ రావడం తథ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 26 వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఆషామాషీవి కాదని.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా తెచ్చే ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐడెంటిటీ క్రైసిస్‌తో బాధపడుతున్నారని, అందుకే కేసీఆర్‌పై నోటికొచ్చినట్టు వాగుతున్నారని ఎద్దేవా చేశారు. 2023 సాధారణ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని చెప్పారు. హుజూర్‌నగర్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెళ్లిపోయినా ఏకంగా 14 వేల ఓట్లు అదనంగా వచ్చాయని తెలిపారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకుడు కనీసం ఆయన సొంతూరులో సర్పంచ్‌ను కూడా గెలిపించుకోలేదని ఎద్దేవా చేశారు. పార్టీ నుంచి వెళ్లిపోయినవారు అనామకులుగా మిగిలిపోతారని, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ఉదంతమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.జఔఎ డ ాశీఝ్రీ +బఱఅవం ఏదేమైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోవడం..బీఆర్ఎస్ రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కొండాలక్ష్మణ్ బాపూజీ ఇంట్లో కేసీఆర్ నాయకత్వంలో 2001లో పురుడుపోసుకున్న గులాబీ పార్టీకి దేశంలోనే ఎంతో విశిష్టత ఉన్నదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హుజూర్‌నగర్‌కు చెందిన ఫార్వర్డ్ బ్లాక్ నేత పిల్లుట్ల రఘు పెద్ద సంఖ్యలో తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల పేరిట ఆశలు కల్పించి ఓట్లేయించుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిండా ముంచిందని మండిపడ్డారు. 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

**యాక్టర్లు, యాంకర్లు సీఎం పేరు మర్చిపోతున్నరు**

బీఆర్ఎస్ పాలనలో టీహబ్‌లో రూపుదిద్దుకున్న కంపెనీ స్కైరూట్‌కు రిబ్బన్ కటింగ్ చేసి రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకొన్నారని కేటీఆర్ విమర్శించారు. ఆయనను అక్కడ ఎవరూ పట్టించుకోలేదని, చివరికి యాంకర్ కూడా ముఖ్యమంత్రి శ్రీధర్‌బాబు అని సంబోధించిందని గుర్తుచేశారు. 'సీఎం రేవంత్ పేరును యాంకర్లు, సినిమా యాక్టర్లు కూడా గుర్తుపెట్టుకోవడంలేదు.. ప్రజలైతే రేవంత్‌రెడ్డి పేరు తీస్తేనే బూతుల వర్షం కురిపిస్తున్నరు.. ముఖ్యమంత్రి పేరెత్తితే ముఖం తిప్పుకొంటున్నరు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రెండున్నరేండ్ల పాలనలో కేసీఆర్ చేసిన పనులకు రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేయడం తప్ప చేసిందేమీలేదని దెప్పిపొడిచారు.

**కమల్‌హాసన్‌ను మించిన నటులు కాంగ్రెసోళ్లు**

చిన్న చిన్న తప్పిదాలు, నేతల వ్యవహారశైలితో నల్లగొండ జిల్లాలో 11 సీట్లు కోల్పోయామని కేటీఆర్ చెప్పారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ గెలిచి ఏం ఉద్ధరించిందని ప్రశ్నించారు. 'ఎన్నికల ముందు అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క గ్యారెంటీ కార్డులు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి భద్రంగా దాచిపెట్టుకొమ్మన్నరు..

## రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై
# రంగంలోకి సీఎం చంద్రబాబు

ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతులపై పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో మళ్లీ సాధారణ పరిస్థితి నెలకొనే వరకు రెవెన్యూ, పోలీసు, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

**పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోండి**

ముందుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అందుకొనేందుకు శనివారం ముంబై వెళ్లిన ఆయన.. తిరిగి ఏపీకి బయల్దేరే ముందు ఆదివారం ఉదయం అక్కడి నుంచే సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సమస్యపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,510 పెట్రోలు బంకులు (అవుట్ లెట్లు) ఉండగా... వాటిల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా 421 బంకులు మూతపడ్డాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఇంధన సరఫరా గతంలో కంటే పెరిగినా.. వాహనదారుల ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అకస్మాత్తుగా డిమాండ్ పెరిగిందన్నారు. ఆయిల్ సంస్థలు శనివారం 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్‌ను సరఫరా చేసినట్లు చెప్పారు. ఇంధన కొరత ఉందన్న భయాందోళనలతో వాహనదారులు పెట్రోలు బంకుల దగ్గర బారులు తీరుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆక్వా రైతులు డ్రమ్ముల్లో కొనుగోళ్లు జరుపుతారని, వారికి పెట్రోలు, డీజిలు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందని వివరించారు.


**వాణిజ్య వినియోగదారుల కొనుగోళ్ల వల్లే..**

తర్వాత రాష్ట్రానికి చేరుకున్న వెంటనే సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్లు జరపడం వల్లే సమస్య తలెత్తిందని అధికారులు వివరించారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఆదివారం కూడా 22 శాతం అధికంగా డిమాండ్ ఉందని తెలిపారు. డీజిల్ అమ్మకాలు సాధారణ పరిస్థితులతో (రోజుకు 9,048 కిలోలీటర్ల అమ్మకాలు) పోలిస్తే.. శనివారం 16 శాతం డిమాండ్ (10,556 కిలో లీటర్లు) పెరిగిందని, ఆదివారం కూడా 3 శాతం అధికంగా ఉందని చెప్పారు. నయారా రిలయెన్స్,

జియో తదితర ప్రైవేట్ కంపెనీలు తమ బంకులకు ఇంధన సరఫరాను పూర్తిగా నిలిపివేయడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని కలెక్టర్లు సీఎంకు చెప్పారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికా రులు చెప్పగా.. సీఎం మరింత సీరియస్ అయ్యా రు. 3 రోజుల క్రితమే గుర్తించినప్పుడు పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికలివ్వడం కాదని, ఫలితాలు చూపించాలని చురకలంటించారు.

## టాప్ 100 వేడి నగరాల్లో 95 భారత్‌లోనే!

న్యూఢిల్లీ: ఈ సారి ఎండలతో భారత్ అల్లాడిపోతున్నది. భారత్‌లోని అనేక నగరాలు నిప్పుల కుంపటిలా మారాయంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో టాప్ 100 అత్యంత వేడి నగరాల్లో 95 భారత్‌లో ఉన్నాయంటూ 'ఏక్యూఐ.ఇన్' రియల్‌టైమ్ గ్లోబల్ టెంపరేచర్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 24 సాయంత్రం 5 గంటలకు తీసుకున్న డాటా ప్రకారం, టాప్-20 వేడి నగరాల్లో ప్రయాగ్‌రాజ్ (44 డిగ్రీల సెల్సియస్), అలహాబాద్, మొరాదాబాద్ తదితర నగరాలు ముందున్నాయి.
00:01/01:00



భారత్ ఉపఖండమంతటా ఉష్ణోగ్రత, వేడి గాలుల తీవ్రత పెరిగింది. మహారాష్ట్ర, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భూమిపై అత్యంత వేడితో ఉన్న ప్రాంతంగా భారత్ కొనసాగుతున్నదని నివేదిక పేర్కొన్నది. డజనుకుపైగా నగరాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటింది.

# గులాబీ బాస్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

- బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్
- చిర్రా రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన కెసిఆర్
- నంది నగర్ లోని ఆయన నివాసంలో కలిసిన చిర్రా రవీందర్ యాదవ్
- తెలంగాణ భవన్ లో పార్టీ సమావేశంకు హాజరు అయ్యేందుకు వచ్చిన కెసిఆర్
- సమావేశంకు ముందు కలిసిన చిర్రా రవీందర్ యాదవ్
- రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన కెసిఆర్

హైదరాబాద్, నవతరం: గులాబీ దళపతి, మాజీ సీఎం కెసిఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ అభినందించారు. సోమవారం నంది నగర్ లోని ఆయన నివాసంకు వచ్చిన కెసిఆర్ ని చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. బీఆర్ఎస్ పార్టీ సమావేశంకు హాజరు అయ్యేందుకు వెళ్తుండగా కొద్ది సేపు కెసిఆర్ తో మాట్లాడారు. సమావేశంకు ముందు కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ భుజం తట్టారు. రవీందర్



యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలపై కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని వెల్లడించారు. కెసిఆర్ ను ప్రజలు





కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో గులాబీ జెండాను ఎగర వేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# ఆ ముగ్గురిని తొలగించండి

**జర్నలిస్ట్ సంఘం నాయకులు ఆస్కాని మారుతి సాగర్**







TELANGANA UNION OF WORKING JOURNALISTS
PRESIDENT : ALLAM NARAYANA GENERAL SECRETARY : A.MARUTHY SAGAR

Date 27-04-2026

To
The Honorable Special Commissioner
Information and Public Relations Department
Government of Telangana

Subject: Complaint regarding the unauthorized inclusion of three individuals in the State Accreditation Committee

Respected Sir,

As per G.O. No. 252, the process of selecting members for the State Media Accreditation Committee was completed last month. Accordingly, official orders were issued appointing four members from four journalists' associations (with one nomination still pending from one association), one member from photojournalists, one from video journalists, and one each from large, medium, and small newspapers.

However, in the recent meeting, the Honorable Chairman announced that three additional individuals had been included as members without any official authorization, and they were allowed to participate in the meeting. These included one from photojournalists, one from video journalists, and one from small newspapers. Since this was announced only after attending the meeting, we initially assumed that official orders had been issued.

Upon inquiry, we found that no such official orders existed, and that the Chairman had directly nominated these three members and allowed them to participate. This action is contrary to the spirit of G.O. No. 252. If there was an intention to include these three individuals, the existing members in the respective categories should have been removed first and replaced accordingly. Instead, appointing members at personal discretion raises serious concerns.

As a journalists' association, we bring this matter to your notice. We would like to clarify that we hold no personal grievance against the newly included members. Our concern is solely regarding the flaws in the selection process. With the addition of these three individuals, there are now two members each representing video journalists, photojournalists, and small newspapers.

We request that this matter be handled transparently and corrected at the earliest.

Yours sincerely,

(D. YOGANANDAM) TRESURER

TAPPAL 27 APR 2026

A. AVVARI BHASKAR State Joint Secretary

Askani Maruti Sagar
General Secretary, TUWJ
Accreditation Member

Flat 103, Block - I, New MLA Quarters, Adarshnagar, Hyderabad, Email : tuwjh143stateoffice@gmail.com
Mobile No : 90107 56666, 80087 11884

హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తను కొనసాగుతున్న యూనియన్ నుండి ముగ్గురు అనుబంధ సంఘ సభ్యులను స్వయంగా నామినేట్ చేసి నిబంధనలకు విరుద్ధంగా గత సమావేశం లో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ సభ్యులుగా ప్రకటించారని తెలిపారు. అంతే కాకుండా వారిని సమావేశంలో కూర్చోవడానికి అనుమతించారని అన్నారు. 252 జీవో ప్రకారం వీడియో జర్నలిస్ట్, ఫోటో జర్నలిస్ట్, చిన్న పత్రికల నుండి ముగ్గురు సభ్యులను గత నెల రోజుల క్రితమే అధికారికంగా ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి ప్రకటించారని, అదే కోటా కింద మరో ముగ్గురు సభ్యులను తాజాగా నామినేట్ చేయడం, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. నూతనంగా నియమించిన సభ్యులతో ఫోటో జర్నలిస్ట్ కోటా కింద ఇద్దరు, వీడియో జర్నలిస్ట్ కోట కింద ఇద్దరు, చిన్న పత్రికల కోట కింద ఇద్దరు సభ్యులు జీవో కు విరుద్ధంగా కొనసాగుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు . చైర్మన్ ఇష్టానుసారంగా తనకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా నియమించుకోవడం పట్ల వారు అభ్యంతరాన్ని తెలిపారు. వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకపోతే కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ తదితరులున్నారు.

# రహదారులపై ఆటంకాలు

**రాకపోకలకు ఇబ్బందులు**

**హైడ్రా ప్రజావాణికి 43 ఫిర్యాదులు**







కుత్బుల్లాపూర్, నవతరం: రహదారుల ఆక్రమణలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గేటెడ్ కమ్యూనిటీలు కాకపోయినా గేట్లు పెట్టి, రహదారులకు అడ్డంగా ప్రహరీలు నిర్మించి రాకపోకలకు అంతరాయం కల్పిస్తున్నారని పలువురు ఫిర్యాదులో పేర్కొన్నారు. కీసర మండలం, కాప్రా మున్సిపాలిటీలోని ఓవర్సీస్ బ్యాంకు కాలనీ.. వాస్తవానికి గేటెడ్ కమ్యూనిటీ కాదని.. అయినప్పటికీ నాలుగు కాలనీలకు దారి లేకుండా అడ్డంగా ఫెన్సింగ్ వేయడం, గేట్లు పెట్టడం చేశారని శ్రీ పద్మారావు నగర్ కాలనీ ప్రతినిధులు ఫిర్యాదుచేశారు. కుత్బుల్లాపూర్ మండలం సురారం విలేజ్ సిద్ధి వినాయకనగర్‌లోని 30 ఫీట్ల రహదారిని కబ్జా చేసేయడంతో నర్సాపూర్ మెయిన్ రోడ్డుకు అనుసంధానం చేసే దారి లేకుండా పోయిందని అక్కడి నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాచారంలోని సర్వే నంబరు 157, 162లో గల లే ఔట్‌లో 416 గజాలున్నా ప్లాట్‌ను పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి 639 గజాలు చేసుకుని మల్గీలు నిర్మించి అద్దెలకు ఇచ్చుకున్నారని.. రహదారిని కాపాడాలని అక్కడి నివాసితులు కోరారు. జీడిమెట్ల డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీ పేరిట 1984లో లే ఔట్ వేయగా.. 11 వేల గజాల స్థలాన్ని పార్కుకోసం, ప్రజావసరాలకు కేటయించారు. ఇప్పుడా స్థలం కబ్జాకు గురౌతోందని కాలనీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. షేక్‌పేట్ మండలం, రోడ్ నెం.2లోని సర్వే నెం.129/11 పరిధిలోని దాదాపు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలుజరుపుతున్నారని అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య గారు పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

# కూల్చివేతలన్నీ హైడ్రాకు ఆపాదించడం తగదు

- హైకోర్టు ఆదేశాల మేరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్లు
- సోషల్ మీడియా దుష్ప్రచారాన్ని ఖండించిన హైడ్రా

హైదరాబాద్, నవతరం: ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రా చేసినట్టు చూపించి.. దుష్ప్రచారం చేయడాన్ని హైడ్రా ఖండించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్రతినిధులు గుర్తించాలని హైడ్రా కోరింది. అవగాహన లేకుండా సోషల్ మీడియా ప్రసారం చేస్తున్న వార్తలు.., వీడియోలను.. కబ్జాలు, ఆక్రమణలకు పాల్పడుతున్నవారు హైడ్రాపై దుష్ప్రాచారానికి వాడుతున్నారు. పద్ధతి ప్రకారం హైడ్రాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నగరంలో ఫుట్ పాత్‌ల ఆక్రమణలను హైడ్రా తొలగించడంలేదు. హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపును మూడు మున్సిపల్ (జీహెచ్ ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ) కార్పొరేషన్లు పెద్దయెత్తున చేపట్టాయి. ఈ క్రమంలోనే పాతబస్తీతో పాటు.. నగరంలో అనేక ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు తొలగిస్తున్నాయి. ఈ విషయాన్ని అందరూ గ్రహించాలని హైడ్రా సూచించింది. హైడ్రా భారీ ఆపరేషన్లు చేస్తుంది. బడాబాబులు, కబ్జాదారుల ఆటకట్టించి వారి ఆక్రమణలను హైడ్రా తొలగిస్తుంది. ఇలా వందలు, వేల ఎకరాల ప్రభుత్వ భూముల(ప్రజల ఆస్తిని)ను హైడ్రా కాపాడింది. చెరువులు, నాలాలు, రహదారులు, పార్కుల ఆక్రమణల తొలగింపును హైడ్రా చేపడుతుంది. రెవెన్యూ అధికారుల అభ్యర్థన మేరకు ప్రభుత్వ భూముల ఆక్రమణలను హైడ్రా తొలగిస్తుంది. నగరంలో గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరించే పనిలో హైడ్రా నిమగ్నమై ఉంది. వర్షాకాలం వరదల కట్టడి చేయడమే లక్ష్యంగా హైడ్రా పని చేస్తోంది. పర్యావరణహితమైన నగర నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం.. ఆ దిశగా హైడ్రా పని చేస్తోంది.

# ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి మోడీ సంతాపం


**క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని కితాబు**





న్యూఢిల్లీ,ఏప్రిల్27 ప్రముఖ భారతీయ ఫోటో జర్నలిస్ట్ రఘు రాయ్ మృతికి ప్రధాని మోడీ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్ మహమ్మారితో పాటు వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా 83 ఏళ్ల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రఘు రాయ్ మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. సోమవారం ఎక్స్ వేదికగా ఆయనకు నివాళులర్పించారు. రఘు రాయ్ భారతదేశ జీవనశైలిని తన కెమెరా ద్వారా అద్భుతంగా బంధించిన క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని ప్రధాని పేర్కొన్నారు. మోదీ తన పోస్టులో..పేర్కొన్నరు. రఘు రాయ్ ఫోటోగ్రఫీలో అసాధారణమైన సున్నితత్వం, వైవిధ్యం ఉండేవి. ఆయన ఫొటోగ్రఫీ భారతదేశంలోని వివిధ జీవన పార్శ్వాలను ప్రజలకు చేరువ చేసింది. రఘు రాయ్ మరణం ఫొటోగ్రఫీ, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటు. ఈ విషాదకర సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబసభ్యులు, అభిమానులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారితో ఉన్నాయి. ఓం శాంతి' అని రాసుకొచ్చారు. రఘు రాయ్ 1942లో పంజాబ్‌లోని ఝంగ్‌లో జన్మించారు. సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఆయన 23 ఏళ్ల వయసులోనే ఫొటోగ్రఫీ వైపు వచ్చారు. 'ద స్టేట్స్‌మన్' వార్తా పత్రికలో ఫొటోగ్రాఫర్‌గా చేరారు. దాదాపు 60 ఏళ్ల పాటు ఫొటోగ్రాఫర్‌గా కొనసాగారు. ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆయన తీశారు. దేశంలో చోటుచేసుకున్న ఎన్నో ముఖ్య ఘట్టాలను, విషాదాలను తన కెమెరాతో బంధించారు. దలైలామా, మదర్ థెరీసా, సత్యజిత్ రే, హరి ప్రసాద్ చౌరాసియా, బిస్మిల్లా ఖాన్ వంటి ప్రముఖుల జీవితాల్లోని అరుదైన కోణాలను కెమెరాతో స్పృశించారు.

# ఇలాంటివారిని వదిలిపెట్టొద్దు



హైదరాబాద్, నవతరం: ఓఆంఆర్ సైక్లింగ్ ట్రాక్ లో ఉదయం ఆరు గంటల సమయంలో ఓ మహిళకు ఓ ఉన్మాది యువకుడినుంచి ఎదురైన చేదు అనుభవాన్ని వివరించింది. ఇలాంటి ఉన్మాదులను అరికట్టాలని కోరింది. వేలాది మంది మహిళలు సైక్లింగ్, వాకింగ్ చేసే ట్రాక్ లో ఇలాంటి వాళ్ళు ప్రమాదకరమని చెప్పింది. ఉదయమే సైక్లింగ్ ట్రాక్ లో పోతున్న తన ఎదురుగానే ప్యాంట్ జిప్ విప్పి అసభ్యంగా చేస్తున్నాడని, ధైర్యంగా తాను ఆగి, కెమెరా ఆన్ చేసేప్పటికి వెనుతిరిగి పారిపోయాడని చెబుతూ, ఆ లైంగిక ఉన్మాది వీడియో కూడా షేర్ చేసింది. ఇలాంటి వారిని పోలీసులు అరికట్టాలని, వేలాదిమంది సైక్లింగ్, వాకింగ్ చేసే ట్రాక్ లో ఇలాంటి వాళ్ళు ప్రమాదకరమని చెప్పింది.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు పక్రియ

***అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతిమా సింగ్***
***హవేలీ ఘన్‌పూర్ మండల కేంద్రం ఆకస్మిక తనిఖీ***

మెదక్,ఏప్రిల్27 :మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్రియ వేగవంతంగా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని 38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేశామన్నారు. ధాన్యం కొనుగోలు పక్రియ సాఫీగా సాగేందుకు?మూడు దశల్లో టోకెన్ పద్దతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా?తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు పక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు.

# ధనుష్‌తో మరోమారు వెంకీ అట్లూరి జత



తమిళ నటుడు ధనుష్‌తో 'సార్' సినిమా తీసి విజయం అందుకున్నారు తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధం బలపడింది. ధనుష్ నటించిన ఏ సినిమా తెలుగులో విడుదలైనా వెంకీ అట్లూరి ప్రమోషన్స్‌లో భాగమవుతున్నారు. 'సార్' కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. ఈ రూమర్స్ నిజమేనని స్పష్టమైంది. హైదరాబాద్‌లో జరిగిన 'కర' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెంకీ అట్లూరి గెస్ట్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనుష్ వెంకీని ఉద్దేశించి మాట్లాడుతూ 'చివరి నిమిషంలో పిలిచినా వచ్చినందుకు థ్యాంక్స్. మీరు నాకు బ్రదర్‌లాంటివారు. 'సార్' లాంటి మంచి చిత్రాన్ని నాకు ఇచ్చారు. 'సార్' తర్వాత మీరో కథ నెరేట్ చేసి.. అదృశ్యమయ్యారు. ఆ కథను సంపూర్ణంగా తీసుకురండి. సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నా. మీ సక్సెస్‌కు చాలా ఆనందిస్తున్నా. మీ గత చిత్రం 'లక్కీ భాస్కర్' చాలా నచ్చింది. మీ రాబోయే సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' కు కూడా శుభాకాంక్షలు' అని అన్నారు. ధనుష్ నటించిన 'కర' సినిమా ఈ నెల 30న విడుదల కానుంది.



# శరవేగంగా కల్కి-2 షూటింగ్

తమిళ నటుడు శింబు కూడా చేరినట్లు ప్రచారం

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పురాణాల ఆధారంగా భవిష్యత్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'ను మరింత భారీ స్థాయిలో తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. కథను మరింత లోతుగా, భావోద్వేగపూర్వకంగా తీర్చిదిద్దేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. మొదటి భాగంలో చూపించిన ప్రపంచాన్ని విస్తరించి, కొత్త పాత్రలు, ఆసక్తికరమైన మలుపులతో సీక్వెల్‌ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ సీక్వెల్‌లో ఒక పవర్‌ఫుల్ స్పెషల్ పాత్ర ఉండబోతుందని, అది క్లైమాక్స్‌లో కీలకంగా మారుతుందని టాక్. ఆ పాత్ర కోసం తమిళ స్టార్ హీరో శింబును సంప్రదించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన



ఈ సినిమాలో నటిస్తే తమిళ మార్కెట్‌లో సినిమాకు మరింత బలం చేకూరే అవకాశముందని అంటున్నారు. మొదటి భాగం చివర్లో ప్రభాస్ పాత్రను కర్ణుడిగా చూపిస్తూ మేకర్స్ ఇచ్చిన ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. దీంతో సీక్వెల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈసారి కథ ప్రధానంగా కర్ణుడి గతం, అతని గాథ, తిరిగి రావడం వంటి అంశాలపై నడుస్తుందని సమాచారం. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆయన మళ్లీ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుండగా, బిజీ షెడ్యూల్ కారణంగా అభిమానులను కలవలేకపోయానని ఆయన తెలిపారు.




# జూన్ 25న పెద్ది విడుదల ఖాయం

దర్శకుడు సానా బుచ్చిబాబు వెల్లడి

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం విడుదలపై క్లారిటీ వచ్చింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఫైనల్‌గా జూన్ 25న విడుదల కానుందని రెండ్రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే! అయితే దీనిపై దర్శకుడు సాన బుచ్చిబాబు క్లారిటీ ఇచ్చారు. ధనుష్ హీరోగా నటించిన 'కర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. అక్కడ 'పెద్ది రిలీజ్ ఎప్పుడు అని అభిమానులు గోల చేయగా బుచ్చి విడుదల తేదిని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 25 సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దీంతో అభిమానులు కాస్త ఊరట చెందారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో క్రీడా నేపథ్యంలో సాగే చిత్రమిది.

ఇందులో చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు దుమ్ము లేపేశాయి. త్వరలో ఓ డ్యూయెట్ రానుంది.

ఆ తర్వాత శ్రుతీహాసన్, రామ్‌చరణ్‌పై చిత్రీకరిస్తున్న ప్రత్యేక గీతాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. షూటింగ్ ఆలస్య, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమయం సరిపోకపోవడం వల్ల విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే.






# ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్

## సాయిపల్లవి కాదు కాదు...రుక్మిణీ వసంత్

జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి రూపొందించబోతున్న సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో సాయిపల్లవి నటించబోతోందనే వార్త కొంతకాలంగా మీడియాలో చక్కర్లు కొడుతోంది. అలానే ఆమె పేరుతో పాటు నయనతార పేరు కూడా ఆ మధ్య వినిపించింది. అలా మరో ఇద్దరు ముగ్గురి పేర్లనూ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రతో ముడి పెట్టి కొందరు ప్రచారం చేశారు. అయితే ఫైనల్‌గా సాయిపల్లవి దగ్గరే అది ఆగింది. కానీ ఇప్పుడు ఆ పాత్ర సాయి పల్లవి చేజారి... రుక్మిణీ వసంత్ ను చేరిందని వార్తలు వస్తున్నాయి. సాయిపల్లవికి ఈ పాత్ర చేయాలనే కోరిక బలంగా ఉన్నా... ఇప్పటికే ఆమె కమిట్ అయిన సినిమాల కారణంగా డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఈ పాత్రను వదిలేసుకుందని అంటున్నారు. ఇదిలా ఉంటే... పలు కన్నడ, తెలుగు సినిమాలతో ఇప్పటికే దక్షిణాది సినీ అభిమానుల గుండెల్లో చోటు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. 'కాంతార: చాప్టర్ 1'తో రుక్మిణీ వసంత్ సైతం జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె యశ్ మూవీ 'టాక్సిక్'లో నటిస్తోంది. అలానే ప్రభాస్ సరసన 'డ్రాగన్' చేస్తోంది. తమిళంలోనూ ధనుష్ మూవీలో రుక్మిణీ వసంత్ ఎంపికైందని వార్తలు వచ్చాయి. కెరీర్ మంచి ఊపు మీద ఉన్న ఈ సమయంలో ఆమె ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రను చేస్తే ఖచ్చితంగా అది ప్రాజెక్ట్‌కు ఉపయోగపడే అంశమే! సుబ్బులక్ష్మిగా నటించబోతోందనే విషయాన్ని ఇంకా అధికారికంగా మేకర్స్ ప్రకటించలేదు.

# కార్తీతో బోయపాటి మూవీ



టాలీవుడ్‌లో 'మాస్ సినిమాల చిరునామా'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోయపాటి శ్రీను, స్క్రీన్ మీద హీరోని ఎంత పవర్‌ఫుల్‌గా చూపించవచ్చో, విలన్‌ను ఎంత భయంకరంగా సృష్టించవచ్చో.. బోయపాటి సినిమాలను చూస్తే అర్థమవుతుంది. కేవలం ఫైట్లు, రక్తం మాత్రమే కాకుండా, ప్రేక్షకుడి నరాల్లో రక్తం ఉడికేలా చేసే హై-వోల్టేజ్ ఎలివేషన్లు ఆయన సొంతం.

ఒక సాధారణ కథను కూడా తనదైన మేకింగ్ స్టైల్‌తో వెండితెరపై ఒక విజువల్ వండర్‌గా మార్చడంలో ఆయన దిట్ట. మొదటి సినిమా నుండి మొన్నటి 'అఖండ-2' వరకు ఆయన ఎంచుకునే యాక్షన్ సీక్వెన్స్, డైలాగ్ డెలివరీలో ఒక ప్రత్యేకమైన 'బోయపాటి మార్క్' స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, అఖండ-2 తర్వాత ఆయన ఎవరితో జతకట్టబోతున్నారనే విషయంపై గత కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మొదట ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో సరైనోడు-2 సినిమా ఉంటుందని ప్రచారం జరిగినప్పటికీ, వివిధ కారణాల వల్ల అది పట్టాలెక్క లేదు. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలతో సినిమా ఉంటుందని వార్తలు వచ్చినా, అవి కేవలం పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ పేరు తెరపైకి రావడంతో సినీ ప్రియుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న హీరో కార్తీ కి మాస్ యాక్షన్ సినిమాలంటే మక్కువ ఎక్కువే.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com